క్లుప్తంగా

బోర్గాం(పి)లో ఫుడ్ ఫెస్టివల్



మోపాల్: నగర శివారులోని బోర్గాం(పి) జెడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు తీసుకోవాల్సిన పోషకాహారంపై ఫుడ్ ఫెస్టివల్ శనివారం నిర్వహించారు. అంతకుముందు పేరెంట్స్, టీచర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పదోతరగతి పరీక్షల సన్నద్ధతపై పలు అంశాలు చర్చించారు. ఫుడ్ ఫెస్టివల్‌లో 50 వరకు వివిధ రకాల ఆహార పదార్థాలను తల్లిదండ్రులు ప్రదర్శించారు. ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమంతో ఏ పదార్థంలో ఏయే పోషక విలువలు ఉంటాయో తెలుస్తాయని హెచ్ఎం శంకర్ పేర్కొన్నారు. కార్యక్రమంలో ఏపీసీ కమిటీ సభ్యులు, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు సంధ్యారాణి, అనుపమ, గంగాధర్, శ్రీకాంత్, జ్యోతి, కరుణ శ్రీదేవి, వినోద్, వేణు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలల్లో తల్లిదండ్రుల సమావేశాలు

మోపాల్: మండలంలోని సిర్‌పూర్, మోపాల్, కేజీబీవీ, మంచిప్ప, పలు ప్రభుత్వ పాఠశాలల్లో శనివారం తల్లిదండ్రుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలల్లో నెలకొన్న సమస్యలు, పాఠ్యాంశాల బోధన, తదితర అంశాల గురించి సమావేశంలో చర్చించారు. సమావేశాల్లో పాఠశాలల హెచ్ఎంలు, ఉపాధ్యాయులు, ఏపీసీ కమిటీల ప్రతినిధులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ప్రజా పోరాటాలకు సన్నద్ధం చేయాలి



నిజామాబాద్ సిటీ: ప్రజా పోరాటాలకు ప్రజలను సన్నద్ధం చేయాలని, అందుకు సభ్యులు సహకరించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి రమేశ్‌బాబు అన్నారు. శనివారం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. కార్మికవర్గ, ప్రజాసమస్యలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తున్నాయని అన్నారు. కార్యక్రమంలో నాయకులు పెద్ది వెంకట్ రాములు, సిరిప లింగం, అనసూయమ్మ, కటారి రాములు, నల్లాల నరసయ్య, ఉద్ధవ్, సతీశ్ పాల్గొన్నారు.

27న ఉపాధి హామీ ప్రజావేదిక

డిచ్‌పల్లి: ఎన్ఆర్ఈజీఎస్‌లో భాగంగా మండలంలోని అన్ని గ్రామాల్లో 2023 ఏప్రిల్1 నుంచి 2024 మార్చి 31 వరకు నిర్వహించిన పనులపై సామాజిక తనిఖీ బృందం ఈ నెల 26వరకు సామాజిక తనిఖీలు నిర్వహిస్తాయని ఎంపీడీవో శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. అనంతరం 15వ విడత సామాజిక తనిఖీ మండల స్థాయి ప్రజావేదిక ఈ నెల 27న మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో నిర్వహిస్తారని ఆయన పేర్కొన్నారు.

ఎమ్మెల్యేకు వినతి



నిజామాబాద్‌నాగారం: నగదు రహిత వైద్యాన్ని అన్ని కార్పొరేట్, ప్రైవేటు ఆస్పత్రుల్లో అనుమతించేలా వైద్యశాఖ మంత్రితో చర్చించాలని కోరుతూ తెలంగాణ ఆల్ పెన్షనర్స్-రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ జిల్లా కమిటీ సభ్యులు బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డికి శనివారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ప్రతినిధులు ఎమ్మెల్యేను సన్మానించి జ్ఞాపికను బహూకరించారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో జిల్లా అధ్యక్షుడు కె రామ్మోహన్ రావు, నాయకులు శిర్ప హనుమాన్లు, ఈవీఎల్ నారాయణ, హమీద్ ఉద్దీన్, లక్ష్మీనారాయణ, లింగయ్య, శ్రీనివాస్ రావు, రైసుద్దీన్, జీవన్ రావు తదితరులు ఉన్నారు.

ఎస్‌హెచ్‌వోకు వినతి



నిజామాబాద్ రూరల్: రూరల్ పీఎస్ పరిధిలోని ఖానాపూర్ ఒకటో డివిజన్ భాగ్యనగర్‌కు చెందిన ఓ మహిళ క్రైస్తవ మతంపై ప్రచారం చేస్తోందని ఆమెపై చర్యలు తీసుకోవాలని కోరుతూ విశ్వహిందు పరిషత్ సభ్యులు ఎస్‌హెచ్‌వో ఆరిఫ్‌కు శనివారం వినతిపత్రం అందజేశారు. తమ మతంలోకి వస్తే ఇంట్లో ఉన్న సమస్యలతో పాటు ఒంటిలో ఉన్న రోగాలు నయమవుతాయంటు ఇంటింటా ప్రచారం చేస్తోందని సభ్యులకు ఎస్‌హెచ్‌వోకు వివరించారు. అనంతరం గ్రామంలో సభను ఏర్పాటు చేసి క్రైస్తవ మతంపై ప్రచారం చేస్తున్న మహిళపై విశ్వహిందు పరిషత్ సభ్యులు పోలీసులకు సమాచారం అందించడంతో ఎస్‌హెచ్‌వో ఘటన స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ నాయకులు, విశ్వహిందు పరిషత్ సభ్యులు ఉన్నారు.

అమిత్‌షా జాతికి క్షమాపణలు చెప్పాలి



పులాంగ్ ప్రాంతంలో అమిత్‌షా దిష్టిబొమ్మను దహనం చేస్తున్న మాలమహానాడు నాయకులు

నిజామాబాద్ సిటీ/ నిజామాబాద్ నాగారం/ సిరికొండ: పార్లమెంట్ సాక్షిగా భారత రాజ్యాంగ నిర్మాత అంబేడ్కర్‌ను అవమానపర్చే విధంగా మాట్లాడిన కేంద్ర హోంమంత్రి అమిత్‌షా దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని ప్రజా సంఘాల నాయకుల డిమాండ్ చేశారు. శనివారం జిల్లాకేంద్రంలో ధర్నాచౌక్‌లో నిరసన కార్యక్రమాలు చేపట్టారు. అమిత్‌షా దిష్టిబొమ్మ దహనం చేశారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ.. రాజ్యాంగాన్ని రద్దుచేసే కుట్రలో భాగంగానే అమిత్ షా అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేశారన్నారు. అమిత్ షాను మంత్రి పదవి నుంచి బర్తరఫ్ చేయాలన్నారు. నాయకులు నూర్జహాన్, విఘ్నేశ్, సావిత్రి, పద్మ, విజయ, కళమ్మ, సరిత, విజయ, దినేశ్, చక్రి, రాజు పాల్గొన్నారు.

అంబేడ్కర్‌పై అమిత్‌షా చేసిన వ్యాఖ్యలను వెనక్కి తెలుసుకోవాలని ఐఎఫ్‌టీయూ నాయకులు డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో సమావేశం నిర్వహించి మాట్లాడారు. వెంటనే అమిత్‌షా జాతికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. నాయకులు శివకుమార్, రాజు, మోహన్, ప్రసాద్, ఇర్ఫాన్, సురేశ్, ప్రశాంత్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

జిల్లా మాలమహానాడు ఆధ్వర్యంలో అమిత్ షా దిష్టిబొమ్మను నగరంలోని పులాంగ్ ప్రాంతంలోని అంబేద్కర్ విగ్రహం ఎదుట దహనం చేశారు. అంబేడ్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర మంత్రి అమిత్‌షా వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని మాలమహానాడు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సీరడి లక్ష్మణ్ డిమాండ్ చేశారు. కేంద్రం అమిత్‌షా పై చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో సక్కి విజయ్ కుమార్, సక్కి ప్రభంజన్, అబ్దుల్ అజీజ్, షేక్ హుస్సేన్, జహీర్ బాయ్, సాజిద్, లక్ష్మణ్, దండు అనిల్, శ్రవణ్, సుంకరి విజయ్, కిశోర్, తలారి బాబు, సిర్పూర్ రమేశ్, ఠాగూర్, నవీన్, సుభాష్, సాయి, సాగర్ పాల్గొన్నారు.

సిరికొండ మండల కేంద్రంలో మాల మహానాడు నాయకులు కేంద్ర హోంమంత్రి అమిత్‌షా దిష్టిబొమ్మను దహనం చేశారు. అంబేడ్కర్‌పై చేసిన వ్యాఖ్యలను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో తలారి హేమంత్, రాజేశ్వర్, ముత్తెన్న, రాకేశ్, భూపతి, వెంకటేశ్, ధనుంజయ్, రాహుల్, మనోజ్ పాల్గొన్నారు.



ధర్నా చౌక్‌లో దిష్టిబొమ్మను దహనం చేస్తున్న నాయకులు



సిరికొండలో..



మాట్లాడుతున్న ఐఎఫ్‌టీయూ నాయకులు

బాపూజీ వచనాలయ ఆస్తులను పరిరక్షించాలి



మాట్లాడుతున్న సీపీఐ నాయకులు

నిజామాబాద్ సిటీ: జిల్లా కేంద్రంలోని బాపూజీ వచనాలయ ఆస్తులపై ప్రభుత్వం విచారణ చేపట్టాలని సీపీఐ జిల్లా కార్యదర్శి ఓమయ్య అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. బాపూజీ గ్రంథాలయం పరిరక్షణకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. బాపూజీ వచనాలయం సామాన్యులకు అందుబాటులో లేకుండా చేస్తున్నారని అన్నారు. వచనాలయ భూములను కాపాడాలని కోరారు. ఇటీవల జరిగిన ఎన్నికలపై తమకు అభ్యంతరం ఉందని, హైకోర్టులో దావా వేసినట్లు వచనాలయ సభ్యుడు కోనేరు సాయికుమార్ తెలిపారు. సమావేశంలో సిర్పలింగం, గణేశ్, రాజేశ్వర్, రఘురాం, నవీన్, నరేశ్ పాల్గొన్నారు.

కాంట్రాక్టు ఏఎన్ఎంల రాస్తారోకో



ధర్నా చేస్తున్న కాంట్రాక్టు ఏఎన్ఎంలు

నిజామాబాద్ సిటీ: కాంట్రాక్ట్ ఏఎన్ఎంలకు ఎలాంటి రాత పరీక్ష లేకుండానే ప్రభుత్వం వారి సర్వీసులను రెగ్యులరైజ్ చేయాలని సీఐటీయూ నాయకులు డిమాండ్ చేశారు. శనివారం జిల్లాకేంద్రంలోని ధర్నాచౌక్ వద్ద కాంట్రాక్టు ఏఎన్ఎంలు రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి నూర్జహాన్ మాట్లాడుతూ.. కాంట్రాక్టు ఏఎన్ఎంల రాత పరీక్షలను రద్దు చేయకుంటే మరో పోరాటానికి సిద్ధమవుతామన్నారు. కార్యక్రమంలో నాయకులు ప్రమీల, గంగాజమున, సావిత్రి, విజయలక్ష్మి, సావిత్రి, సరోజ, సుమలత, పద్మ, సంతోషి, సరోజ పాల్గొన్నారు.

గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలి



చైర్మన్ రాజారెడ్డిని సన్మానిస్తున్న వీడీసీ ప్రతినిధులు

మోపాల్:యువకులు, పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యే అభ్యర్థులు గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతరెడ్డి రాజారెడ్డి సూచించారు. శనివారం నగరశివారులోని బోర్గాం(పి)లో గ్రంథాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. గ్రంథాలయంలో ఉన్న పుస్తకాలు, పాఠకుల సంఖ్య, ఇతరత్ర వివరాలను గ్రంథ పాలకుడిని అడిగి తెలుసుకున్నారు. జిల్లాలోని అన్ని గ్రంథాలయాల్లో పుస్తకాల కొరత లేకుండా చూస్తామని, ముఖ్యంగా పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే అభ్యర్థులకు అవసరమైన పుస్తకాలను అందుబాటులో ఉంచుతామని తెలిపారు. అనంతరం చైర్మన్‌ను వీడీసీ ప్రతినిధులు సన్మానించారు. కార్యక్రమంలో వీడీసీ అధ్యక్షుడు ఈగ నర్సారెడ్డి, ప్రతినిధులు మహేందర్‌రెడ్డి, గంగారెడ్డి, ఎర్రన్న, చిట్టి సాయిరెడ్డి, శ్రీను, దాసరి ఆనంద్, రాంచందర్ తదితరులు పాల్గొన్నారు.

వైద్యశాఖ మంత్రి హరీశ్‌రావు!

- జీజీహెచ్‌లో మారని మంత్రి ఫొటో



నిజామాబాద్ నాగారం: కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది గడిచినా జీజీహెచ్‌లో మాత్రం వైద్యశాఖ మంత్రి ఫొటోను మార్పు చేయలేదు. గత ప్రభుత్వంలో వైద్యశాఖ మంత్రిగా ఉన్న హరీశ్‌రావు ఫొటోను జీజీహెచ్‌లోని రేడియాలజీ హబ్ ప్రధాన ద్వారం దగ్గర అధికారులు అలాగే ఉంచారు. ఆదివారం రాష్ట్ర వైద్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ జిల్లా కేంద్రానికి రానున్నారు. ఈ నేపథ్యంలో ఆస్పత్రిని సుందరంగా తీర్చిదిద్దుతున్నారు. అయినా హరీశ్ రావు ఫొటో తొలగించలేదు. దీంతో అధికారుల నిర్లక్ష్యంపై సర్వత్రా విమర్శలు వినిపిస్తున్నాయి.

జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక



డిచ్‌పల్లి: మండలంలోని మిట్టాపల్లి ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థి రవీందర్ జాతీయ స్థాయి నెట్‌బాల్ పోటీలకు ఎంపికైనట్లు హెచ్ఎం సుశీల్‌కుమార్ శనివారం పేర్కొన్నారు. ఇటీవల కరీంనగర్‌లో నిర్వహించిన రాష్ట్ర స్థాయి స్కూల్ గేమ్స్ అండర్-14 విభాగంలో నిజామాబాద్ జిల్లా జట్టు తరపున రవీందర్ పాల్గొన్నారని తెలిపారు. పోటీల్లో ఉత్తమ కనబర్చిన రవీందర్ జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనట్లు ఆయన పేర్కొన్నారు. ఈ నెల 25 నుంచి 28వరకు ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలో నిర్వహించే జాతీయ స్థాయి పోటీల్లో తెలంగాణ జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తారని తెలిపారు. అనంతరం రవీందర్‌ను, ఫిజికల్ డైరెక్టర్ గంగాధర్‌ను హెచ్ఎంతో పాటు ఉపాధ్యాయులు, వీడీసీ సభ్యులు అభినందించారు.

ఘనంగా గణిత దినోత్సవం



జక్రాన్‌పల్లి/ సిరికొండ: జక్రాన్‌పల్లి మండలంలోని తొర్లికొండ జెడ్పీహెచ్ఎస్‌లో గణిత దినోత్సవాన్ని శనివారం నిర్వహించారు. రామానుజన్ చిత్ర పటానికి హెచ్ఎం శ్రీనివాస్ పూలమాలలు వేసి నివాళులర్పించారు.విద్యార్థులు గణితానికి సంబంధించిన లెర్నింగ్ మెటీరియల్స్ తయారు చేశారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. సిరికొండ సత్యశోధక్ పాఠశాలలో జాతీయ గణిత దినోత్సవాన్ని పురస్కరించుకొని గణిత శాస్త్ర వర్క్ షాప్ నిర్వహించారు.విద్యార్థులకు పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు.విద్యార్థులు రూపొందించిన గణిత చార్టులు, మాడ్యూల్స్ ఆకట్టుకున్నాయి. విద్యార్థులు 'మ్యాథ్స్‌డే' అని ఇంగ్లిష్ అక్షర మాల ఆకారంలో కూర్చొని ప్రదర్శన ఇచ్చారు. ప్రిన్సిపాల్ నర్సయ్య,ఉపాధ్యాయులు ఉన్నారు.

ఘనంగా ప్రపంచ ధ్యాన దినోత్సవం

ఖలీల్‌వాడి: ప్రపంచ ధ్యాన దినోత్సవం సందర్భంగా న్యాయవాద పరిషత్, ఆర్ట్ ఆఫ్ లీవింగ్ ఆధ్వర్యంలో బార్ అసోసియేషన్ హాల్‌లో ధ్యాన దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయవాద పరిషత్ జిల్లా అధ్యక్షుడు మల్లెపూల జగన్ మోహన్ మాట్లాడుతూ.. ధ్యానం చేస్తే ఎన్నో సమస్యలు పరిష్కారం అవుతాయని, మనస్సు ప్రశాంతంగా ఉంటుందని అన్నారు. నిత్య జీవితంలో అందరూ ధ్యానం అలవాటు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో రాజరాని అగర్వాల్, రాజ్‌కుమార్ సుబేదార్, సుదర్శన్‌రెడ్డి, అంకిత, పులి జైపాల్, ప్రభాకర్‌రెడ్డి, గంగారాం, మధుకర్, శ్రీమన్, సాదుల్ల, ఆశా నారాయణ, చరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

బర్కత్‌పుర పాఠశాలలో ఆహారోత్సవం

నిజామాబాద్‌అర్బన్: నగరంలోని బర్కత్‌పుర పాఠశాలలో శనివారం ఆహారోత్సవం నిర్వహించారు. అనంతరం పాఠశాలలో విద్యార్థులు తయారు చేసిన వంటకాలను ప్రదర్శించారు. కార్యక్రమంలో హెచ్ఎం కృపాల్ సింగ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కళాశాలలో తల్లిదండ్రుల సమావేశం

నిజామాబాద్‌అర్బన్: నిజామాబాద్ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో శనివారం విద్యార్థినుల తల్లిదండ్రుల సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఇంటర్ విద్య 90 రోజుల ప్రణాళికను ప్రిన్సిపాల్ బుద్ధిరాజ్ తల్లిదండ్రులకు వివరించారు. విద్యార్థినుల మార్కుల జాబితా, విద్యార్థుల స్థితిగతులను ప్రిన్సిపాల్ వివరించారు. విద్యార్థుల చదువుపై తల్లిదండ్రులు కూడా పర్యవేక్షణ చేయాలని సూచించారు. విద్యార్థుల భవిష్యత్తుకు తాము, అధ్యాపకులు కృషి చేస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు క్రమం తప్పకుండా కళాశాలకు హాజరు అయ్యేలా చూడాలని తల్లిదండ్రులకు సూచించారు. సమావేశంలో అకడమిక్ మానిటరింగ్ కమిటీ అధ్యాపకుడు ఫయీముద్దీన్, అధ్యాపకులు పాల్గొన్నారు.

సెల్‌ఫోన్ అందజేత



సిరికొండ: మండలంలోని దుప్య తండాకు చెందిన బాలకృష్ణకు సెల్‌ఫోన్‌ను ఎస్సై ఎల్‌రామ్ శనివారం అందజేశారు. బాధితుడు తన సెల్‌ఫోన్ పోయిందని పీఎస్‌లో ఫిర్యాదు చేశాడు. దీంతో పోలీసులు సీఈఐఆర్ ద్వారా ఫోన్‌ను కనిపెట్టి బాధితుడికి అందజేశారు. మహిళా కానిస్టేబుల్ సంధ్య ఉన్నారు.

ఇంధన వనరులను పొదుపుగా వాడాలి



నిజామాబాద్ రూరల్: ఇంధన వనరులను పొదుపుగా వాడాలని టీజీ రెడ్ కో మేనేజర్ అరుణ్ అన్నారు. మండలంలోని గూపన్‌పల్లి ఉన్నత పాఠశాలలో శనివారం ఇంధన పొదుపు ముగింపు వారోత్సవాలు నిర్వహించారు. టీజీ రెడ్కో ఆధ్వర్యంలో ఇంధన పొదుపుపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. సోలార్ సబ్సిడీ పథకమైన పీఎం సూర్య ఘర్ పథకాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. విద్యార్థులకు చిత్రలేఖనం, వ్యాసరచన పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఫీల్డ్ ఆఫీసర్ జగదీప్ రాము, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వేల్పూర్ ఎస్సైగా సంజీవ్

ఖలీల్‌వాడి: నిజామాబాద్ ట్రాఫిక్ ఎస్సైగా ఉన్న సంజీవ్‌ను వేల్పూర్ ఎస్సైగా నియమిస్తూ(అటాచ్) ఇన్‌చార్జి సీపీ సింధుశర్మ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. సీసీఎస్ నుంచి ఏడో బెటాలియన్‌కు వచ్చిన చంద్రమోహన్‌ను సంజీవ్ స్థానంలో ట్రాఫిక్ ఎస్సైగా అటాచ్ చేశారు.

విదేశీయులకు తెలుగు భాష బోధన కష్టతరం

- సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియన్ లాంగ్వేజెస్ కార్యదర్శి వెంకటేశ్వర్లు



మాట్లాడుతున్న వెంకటేశ్వర్లు

తెయూ(డిచ్‌పల్లి): విదేశీయులకు తెలుగు భాష బోధన కష్టతరమని సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియన్ లాంగ్వేజెస్ కార్యదర్శి వెంకటేశ్వర్లు అన్నారు. తెయూ తెలుగు విభాగం, సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియా లాంగ్వెజెస్, తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యామండలి సంయుక్త ఆధ్వర్యంలో తెయూలో తెలుగు అధ్యాపకులకు శనివారం నాలుగవ రోజు పునశ్చరణ తరగతులు కొనసాగాయి. కార్యక్రమంలో కీలక ఉపన్యాసకులుగా హాజరైన వెంకటేశ్వర్లు 'ఇతర భాషల వారికి తెలుగు నేర్పే పద్ధతులు' అనే అంశంపై ప్రసంగించారు. ఇతర భాషలు, విదేశీయులకు సున్నా నుంచి మొదలు పెట్టి ఒక్కో అక్షరాన్ని నేర్పూతూ వెళ్లాలన్నారు. ప్రముఖ భాషా శాస్త్రవేత్త , ఆచార్య బాణాల భుజంగ రెడ్డి మాట్లాడుతూ.. భారతీయ భాషల్లో ద్రావిడ భాషల ప్రత్యేకతను విద్యార్థులకు వివరించాలని తెలిపారు. తెలుగు లోని అచ్చులు, హల్లులను విద్యార్థుల నోటితో పలికించాలని అప్పుడే స్పష్టత వస్తుందన్నారు. ప్రముఖ కథా రచయిత, విమర్శకుడు కేపీ అశోక్ కుమార్ ప్రసంగిస్తూ.. తొలితరంలో వచ్చిన నవలా పరిణామ పద్ధతులను వివరించారు. కార్యక్రమంలో కార్యక్రమ నిర్వాహకురాలు కరిమండ్ల లావణ్య, అధ్యాపకులు లక్ష్మణ చక్రవర్తి, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

స్నేహ సొసైటీలో 'సపోస్ క్రిస్మస్'



నిజామాబాద్‌నాగారం:కుల మతాలకతీతంగా ప్రతి ఒక్కరూసేవ తాత్పర్యం, మతసామరస్యం అనేది అలవర్చుకోవడం ఏసుప్రభు జన్మవృత్తాంతమని జిల్లా సంక్షేమ అధికారిణి రసూల్ బీ, సీఎస్ఐ పాస్టర్ రెవరెండ్ సీహెచ్ జార్జ్ అన్నారు. నగరంలోని స్నేహ సొసైటీలో సపోస్ క్రిస్మస్ వేడులను సొసైటీ కార్యదర్శి సిద్ధయ్య ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. క్రిస్మస్ అంటే క్రీస్తు ఆరాధన అని, ప్రజల కోసం యేసు తన ప్రాణాన్ని తృణప్రాయంగా త్యాగం చేశారని తెలిపారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జ్యోతి, వైస్ ప్రిన్సిపాల్ రాజేశ్వరి, వెంకటేశ్వర్ రావు, శ్రీధర్,బ్రహ్మయ్య,సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.

జీజీహెచ్‌లో విచారణ చేపట్టాలి

నిజామాబాద్‌నాగారం:జీపీహెచ్‌లో జరుగుతున్న తప్పిదాలపై విచారణ చేపట్టాలని బీమ్ ఆర్మీ జిల్లా కార్యదర్శి బత్తుల కిష్టయ్య అన్నారు.శనివారం ఆర్అండ్‌బీ గెస్ట్ హౌస్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు.జీజీహెచ్‌లో మెడికల్ లీగల్ సర్టిఫికెట్ కోసం రెండు బుక్కులను ప్రింట్ చేయడంపై పలు అనుమానాలకు తావిస్తోందని అన్నారు. జీజీహెచ్‌లో ఆరోగ్యశ్రీ, డైట్ టెండర్ల సమస్యలను వైద్య శాఖ మంత్రి పరిష్కరించాలని అన్నారు. సమావేశంలో మాదాలే అజయ్, విజయ్ సాలంకే, సీహెచ్ వెంకటరమణ, దయానంద్ సోన్ కాంబ్లె,జగన్, అజయ్, ఆదిత్య, రాజు పాల్గొన్నారు.

కొనసాగుతున్న పీజీ పరీక్షలు

తెయూ(డిచ్‌పల్లి): తెయూ పరిధిలో కొనసాగుతున్న పీజీ సెమిస్టర్ రెగ్యులర్ థియరీ, ప్రాక్టికల్ పరీక్షలు శనివారం ప్రశాంతంగా జరిగినట్లు ఆడిట్ సెల్ డైరెక్టర్ ఘంటా చంద్రశేఖర్ తెలిపారు. ఈ పరీక్షలకు 127 మందికి 126 మంది హాజరు కాగా ఒకరు గైర్హాజరైనట్లు ఆయన పేర్కొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

నిజామాబాద్‌అర్బన్: బ్రిడ్జి కోర్సుల ప్రవేశానికి విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని ఐటీఐ ప్రిన్సిపాల్ యాదగిరి శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఐటీఐలో రెండేళ్ల శిక్షణ పూర్తి చేసిన వారు పాలిటెక్నిక్ కళాశాలలో రెండో సంవత్సరం అడ్మిషన్లకు బ్రిడ్జి కోర్సులకు దరఖాస్తులు చేసుకోవాలన్నారు. ఐటీఐలో 60 శాతం మార్కులతో ఉత్తీర్ణులైన వారు అర్హులన్నారు. మెరిట్ ఆధారంగా ఎంపిక ఉంటుందాన్నరు. ఈ నెల 30లోగా దరఖాస్తులను ఐటీఐ కళాశాలలో అందించాలని కోరారు.

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్స్‌డ్	180
		లైవ్	140
స్కిన్‌లెస్	220	మటన్	800

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	78,600	వెండి(కిలో)	91,000
22 క్యారెట్స్	72,520	- నిజామాబాద్ బిజినెస్	

కూరగాయల ధరలు(రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	16	25	గాజరుగడ్డ	40	60
బెండకాయ	50	80	పచ్చిమిర్చి	30	50
బీరకాయ	50	80	దోసకాయ	30	50
దొండకాయ	40	60	ఆలుగడ్డ	30	60
బీర్నిసుకాయ	40	60	గోబిగడ్డ	25	50
కాకరకాయ	40	60	గోబిపువ్వు	25	50
వంకాయ	30	50	బీట్‌రూట్	40	60
పాలకూర	30	50	కరివేపాకు	50	70
మెంతికూర	30	50	చామగడ్డ	35	60
కొత్తిమీర	20	40	గోరుచిక్కుడు	40	60
పుదీనా	50	80	చిక్కుడుకాయ	35	60
క్యాప్సికం	50	70			

- సుభాష్‌నగర్

ఆధ్యాత్మికం

ఘనంగా అయ్యప్ప పడిపూజ



డిచ్‌పల్లి/ నిజామాబాద్: డిచ్‌పల్లి మండలంలోని ఘన్‌పూర్‌లో శనివారం గ్రామ సన్నిధాన స్వాములు సామూహిక అయ్యప్ప పడి పూజను వైభవంగా నిర్వహించారు. అనంతరం అన్నదానం చేశారు. రూరల్ మండలంలోని సారంగపూర్‌లో అయ్యప్ప స్వాములు పడిపూజను ఘనంగా నిర్వహించారు.

ఘనంగా జగదాంబ దేవి ఆలయ ఉత్సవాలు



జక్రాన్‌పల్లి: మండలంలోని నల్లగుట్ట తండాలో శనివారం జగదాంబ దేవి ఆలయ వార్షికోత్సవ వేడుకలను వైభవంగా నిర్వహించారు. భక్తులు ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. భక్తులకు అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ అనంత్‌రెడ్డి, సంతోష్‌నాయక్, దుబాయ్ శ్రీనివాస్, మున్యానాయక్, పీర్యానాయక్, చందర్‌నాయక్, గంగాధర్‌నాయక్, పుల్‌సింగ్‌నాయక్, తండా పెద్దలు పాల్గొన్నారు.

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	బచ్చల మల్లి -10.20.4.20. 10.35 విడుదల పార్ట్-2(తెలుగు)-1.10 పుష్ప-2(తెలుగు)-7.00
స్క్రీన్-2	విడుదల పార్ట్-2(తెలుగు)-10.10.7.35 యుఐ(తెలుగు)-1.20.10.30 పుష్ప-2(తెలుగు)-4.00
స్క్రీన్-3	ముఫాసా(తెలుగు)3డీ-11.00. 5.00.7.35 పుష్ప-2(తెలుగు)-1.15 10.00

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	పుష్ప-2(తెలుగు)-10.00.2.05.6.10 ముఫాసా(3డీ ఇంగ్లీష్)-10.15
స్క్రీన్-2	ముఫాసా(3డీ తెలుగు)-10.10. 1.00.7.55 పుష్ప-2 (హిందీ)-3.50 10.45
స్క్రీన్-3	విడుదల పార్ట్-2(తెలుగు)-10.00 బచ్చల మల్లి(తెలుగు)-1.35.7.30. 10.30 - యుఐ(తెలుగు)-4.35
స్క్రీన్-4	బచ్చల మల్లి(తెలుగు)-10.25 యుఐ(తెలుగు)-1.25. 7.55 విడుదల పార్ట్-2(తెలుగు)- 4.20.10.50
లలితామహల్	యుఐ(తెలుగు)-11.15 2.15 విడుదల పార్ట్-2(తెలుగు)-6.15.9.15
దేవి	బచ్చల మల్లి తెలుగు)
నటరాజ్	విడుదల పార్ట్-2(తెలుగు)- 11.15.2.15 ముఫాసా(తెలుగు)- 6.15.9.15
విజయ్	పుష్ప-2 (తెలుగు)

సాక్షి
సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, వధూవరుల శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణం, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలచిన వారు సంప్రదించండి.
99122 20764
90102 86628 (నిజామాబాద్)
94920 10949 (బోధన్, బాన్సువాడ)
95055 08389 (ఆర్మూర్)
Office mail : nzbadvt@gmail.com

సాక్షి
పాఠక మహాశయులకు విజ్ఞప్తి
మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నంబర్లకు ఉదయం 7.00 గం॥ల నుండి రాత్రి 8.00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును.
ఆర్మూర్ సి. ప్రభాకర్ ACO : 9010585333
నిజామాబాద్ అర్బన్ & రూరల్ జి. రాంనాథ్ : 9849180084
బాల్కొండ ప్రవీణ్ : 7893150102
బోధన్ ఎ.శివ : 9848956776
టోల్ ఫ్రీ నెం. 1800 425 9899